## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక








కర్నూలు సంపుటి : 03 సంచిక : 346 శనివారం 16-03-2024 పేజీలు :04 వెల:రూ.2.00


## నేడు మోగనున్న ఎన్నికల నగారా

**షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం**

**నేటి మధ్యాహ్నం మీడియా సమావేశంలో ప్రకటన**

**షెడ్యూల్ వివరాలను వెల్లడించనున్న ఎన్నికల కమిషనర్లు**

న్యూఢిల్లీ,మార్చి15 :సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు రంగం సిద్ధం అయ్యింది. పార్లమెంటుతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగ ఆఉంది. ఈ మేరకు 16న శనివారం ఎన్నికల నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు. ప్రస్తుత లోక్‌సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది.గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే




నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా ఎన్నికల నగారా మోగించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమైంది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సీఈసీ ప్రెస్ మీట్ నిర్వహించనుంది. ఈ మీడియా సమావేశంలో లోక్ సభ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయనుంది. ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. వీటితో పాటు జమ్మూ కశ్మీర్ లో కూడా అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ షెడ్యూ సిద్ధం చేస్తుంది. ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. గతంలో 2019 ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో నిర్వహించారు అధికారులు. ఇప్పుడు కూడా మునపటి విధానాన్నే ఫాలో అవుతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## కేరళలో కమలం వికసిస్తుంది: ప్రధాని మోదీ



పాతానమిట్టె: రాబోయే జనరల్ ఎలక్షన్స్‌లో కేరళ ప్రజలు బీజేపీకి ఓటు వేస్తారని ప్రధాని మోదీ అన్నారు. కేరళలో కమలం వికసిస్తుందని అన్నారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఆయన తన స్పీచ్‌ను ప్రారంభించారు. ఇక్కడ యువతను బీజేపీ ఎంకరేజ్ చేస్తోందని, పాతానమిట్టె నుంచి బీజేపీ అభ్యర్థిగా అనిల్ కే ఆంథోనీ పోటీ చేస్తున్నారని, ప్రజలకు సేవ చేసేందుకు ఆయన ఉత్సాహంగా ఉన్నట్లు ప్రధాని తెలిపారు. కేరళ రాజకీయాల్లో ఇలాంటి యువరక్తం కావాలన్నారు. అందుకే కేరళ ప్రజలు కూడా ఈసారి బీజేపీకి 400 సీట్లు వస్తాయంటున్నారన్నారు. యూడీఎఫ్, ఎల్డీఎఫ్ ఒక్కటై ఓటర్లను చీట్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.కేరళ సంస్కృతిలో ఆధ్యాత్మిక ఉందని, యూడీఎఫ్, ఎల్డీఎఫ్ రాజకీయ హింసకు పాల్పడుతున్నాయని, ఇది కేరళలో శాంతికి విఘాతం కలిగిస్తోందని, రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయన్నారు.కాలేజీలు పలు ప్రాంతాల్లో కమ్యూనిస్టు గూండా అడ్డగా మారిందన్నారు. అవినీతి, అసమర్థ ప్రభుత్వం వల్ల కేరళ ప్రజలు వేదనకు గురవుతున్నట్లు చెప్పారు. ఎల్డీఎఫ్, యూడీఎప్ సైకిల్‌ను బ్రేక్ చేస్తేనే కేరళ ప్రజలకు లాభం జరుగుతుందన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని కేరళ నుంచి తరిమివేయాలంటే తనకు మద్దతు ఇవ్వాలని అన్నారు.

## కాళేశ్వరం కుంగుతుంటే రెండే పిల్లర్లు కూలాయంటావా

**కాంగ్రెస్ వస్తే కరువు వచ్చిందంటావా**

**కెసిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం**

**జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి**

కరీంనగర్,మార్చి15): బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన కరీంనగర్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ లో రెండే పిల్లర్లు కుంగాయాని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. మొన్నటిదాకా అధికారంలో ఉన్నది మీరే కదా.. కాంగ్రెస్ వస్తే..కరువు వస్తుందని అనడం దారుణం.. కేసీఆర్‌కు అవగాహన లేదు.. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం.. బుద్ధి జ్ఞానం ఉన్నోడు ఎవడూ..మా వల్ల కరువు వచ్చిందని అనడని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లర్ల కింద ఇసుక జారిపోతే బ్రహ్మాండం బద్దలైనట్లు ప్రచారం చేస్తున్నారని



కేసీఆర్ అన్నారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ కదనభేరీ సభలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. మొత్తం కాళేశ్వరం సర్వనాశనం అయినా కెసిఆర్‌లో చలనం రాదన్నారు. కెసిఆర్ తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ను స్ఫూర్తిగా తీసుకొని వ్యవసాయ రంగంలో మరింత ముందుకు పోవాలని రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సాంకేతిక విప్లవాన్ని వ్యవసాయంలో సృష్టించాలని డిగ్రీ వ్యవసాయ విద్యార్థులకు సూచించారు. నిరుద్యోగం పెరిగి అందరూ వ్యవసాయం వైపు చూడాల్సి వస్తుందని, వ్యవసాయంలో ఆర్థికంగా మరింత ఎదగాలని, రైతే దేశానికి వెన్నెముక అని, మహిళలుగా క్షేత్ర స్థాయిలో మరింత రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కరీంనగర్ మండలంలోని ముగ్ధుంపూర్ గ్రామంలో 3 కోట్ల రూపాయలతో వెనకబడిన తరగతుల నిధులతో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల వ్యవసాయ బాలికల డిగ్రీ కళాశాల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండురు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు శంఖుస్థాపన చేశారు. వ్యవసాయ డిగ్రీ కాలేజీ విద్యార్థినులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. కాలేజీని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంజూరు చేయించారని, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నామని, ఇక్కడ డంప్ యార్డు ఉండేదని, కాలేజీ నిర్మిస్తున్నామని, ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అభివృద్ధి నిరంతర పక్రియ అని, ఇది అవసరమని, వ్యవసాయ కాలేజీలో వినూత్న పద్దతులు రావాలని పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

హైదరాబాద్,మార్చి15 : ఢిల్లీ మద్యం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇంట్లో శుక్రవారం ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం మద్యం కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. మధ్యాహ్నం నుంచి కవిత నివాసంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్సీ కవిత నివాసం వద్ద బిఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. కేంద్రం, ఈడీకి వ్యతిరేకంగా కార్యకర్తలు నినాదాలు చేస్తున్నారు. ఇప్పటికే కవిత ఇంటి వద్దకు బిఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు. మాజీ మంత్రులు, తన్నీరు



హరీశ్ రావు, కెటిఆర్ కూడా కవిత నివాసానికి చేరుకున్నారు.లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను భయపెట్టేందుకే కవితను అరెస్ట్ చేశారని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి మీడియా ముందు ఆరోపించారు. కవిత అరెస్ట్ పై ఆయన మాట్లాడుతూ.. పిట్ట బెదిరింపులకు భయపడం అన్నారు. కవితను 8.45 గంటలకు విమానంలో ఢిల్లీకి తీసుకెళ్తామన్నారని చెప్పారు. ప్రణాళిక ప్రకారమే కవితను అరెస్టు చేశారని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మహిళ అరెస్ట్ అంశంలో సుప్రీంకోర్టులో కేసు నడుస్తోందని వెల్లడించారు.సుప్రీంకోర్టు సూచనలు కూడా పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 19న సుప్రీంకోర్టులో విచారణ ఉండగానే అరెస్ట్ సరికాదని మండిపడ్డారు. బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని తెలిపారు. కవిత కోసం విమానం టికెట్ బుక్ చేసి మరీ అధికారులు సోదాలకు వచ్చారని చెప్పారు. ఇలాంటి బెదిరింపులు చాలా చూశామన్న ప్రశాత్ రెడ్డి కవిత తరుపున న్యాయ పోరాటం కొనసాగిస్తామన్నారు. మోడీ, రేవంత్ రెడ్డి కలిసి చేస్తున్న కుట్ర ఇది అని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే కవిత్ అరెస్ట్ అన్నారు. మోడీ, రేవంత్ కుట్రలను క్షేత్రస్థాయిలో ఎండగడుతామని హెచ్చరించారు.

## రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ : మంత్రి అయిన తర్వాత అభివృద్ధి పనులకు నేను పుట్టిన గ్రామానికి రావడం చాల సంతోషంగా ఉందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిఅన్నారు. నార్కెట్‌పల్లి మండలం బ్రహ్మణ వెల్లంల గ్రామంలో శుక్రవారం నల్లగొండ నుంచి బ్రాహ్మణ వెల్లంల, బ్రాహ్మణ వెల్లంల నుంచి చిట్యాల వరకు నాలుగు లైన్ల రహదారి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వచ్చే ఏడాది వర్ష కాలం వచ్చేనాటికి బ్రహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. అలాగే ఆరు నెలల్లో డబుల్ రోడ్డును పూర్తి చేస్తామని చెప్పారు. తాను పుట్టి పెరిగిన ఊరికి ఎంత చేసినా తక్కువే అన్నారు. ప్రతీక్ పేరు మీద లైబ్రరీ నిర్మాణం చేసుకుందామని చెప్పారు. గ్రామాన్ని సోలార్ గ్రామం ప్రాజెక్టుగా ఎంపిక చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, తదితరులు ఉన్నారు.




## సీఏఏ అమలుపై స్టే కోరుతూ పిటిషన్‌లు..

**విచారణకు అంగీకరించిన సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ: కేంద్ర సర్కారు ఇటీవల నోటిఫై చేసిన 'పౌరసత్వ సవరణ చట్టం ' అమలుపై స్టే విధించాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఆ పిటిషన్‌లపై మార్చి 19న విచారణ జరపనున్నట్లు శుక్రవారం వెల్లడించింది. సీఏఏ రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై తీర్పు వచ్చే వరకు ఆ చట్టం అమలును నిలిపివేయాలని కోరుతూ కేరళకు చెందిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఇటీవల అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల తదితర పొరుగు దేశాల నుంచి భారత్‌కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వాన్ని కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏను) తీసుకొచ్చింది. కేంద్ర హోంశాఖ ఇటీవలే ఆ చట్టాన్ని నోటిఫై చేసింది. అయితే దానిపై కొన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇది రాజ్యాంగ విరుద్ధం, వివక్షాపూరితమైందంటూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ చట్టం అమలును నిలిపివేయాలని తన పిటిషన్‌లో పేర్కొంది. అలాగే అత్యవసర



విచారణ చేపట్టాలని కోరింది. 'మంగళవారం దీనిపై వాదనలు వింటాం. మొత్తం 190కి పైగా కేసులు ఉన్నాయి. అన్నింటినీ విచారిస్తాం' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పిటిషనర్‌ల తరపు న్యాయవాదులకు తెలిపారు.

## బిఎస్పీకి రెండు ఎంపి స్థానాలు

**నాగర్ కర్నూలు, హైదరాబాద్ కేటాయింపు**

**నాగర్ కర్నూలు నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ**

**ఇరు పార్టీల అంగీకారంతో కెసిఆర్ ప్రకటన**

హైదరాబాద్,మార్చి15 : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య పొత్తు కుదరింది. రెండు సీట్లలో బిఎస్పీ పోటీచేయనుంది. ఈ మేరకు ఇరు పార్టీల మధ్య పొత్తు ఖరారయింది. ఇందులో భాగంగా బీఎస్పీకి రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నాగర్‌కర్నూల్, హైదరాబాద్ ఎంపీ స్థానాలను బీఎస్పీకి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్ పోటీచేయనుంది. ఇప్పటికే 11 ఎంపీ స్థానాలకు తమ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేయాలని రెండు పార్టీలు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు బిఎస్పీ అధినేత్రి మాయావతి కూడా అంగీకరించింది. ఈ నెల 5న బీఆర్ఎస్ అధినేతతో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కూడా సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కూడా చర్చించుకున్నారు. కేవలం ఓట్లు, సీట్ల కోసమే కాకుండా భవిష్యత్తులో కూడా కలిసి పనిచేయాలనే నిర్ణయానికి వచ్చారు ఈ సందర్భంగా రాష్ట్రంలో బీఎస్పీతో కలిసి పనిచేసేందుకు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరంలేదని కేసీఆర్ స్పష్టంచేశారు. ఈ ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని భారత్ రాష్ట్ర సమితి, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నిర్ణయించాయి. ఈ మేరకు సీట్ల పంపకాలు కూడా పూర్తి చేసుకున్నాయి. ఇప్పటికే గులాబీ పార్టీ 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పుడు రెండుస్థానాలను బీఎస్పీకి ఇచ్చింది. అంటే ఇంకా నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేస్తారు. హైదరాబాద్‌లో ఎవరన్నది బిఎస్పీ ప్రకటించాల్సి ఉంది. ఇక్కడ బీఆర్ఎస్ నేతలు బీఎస్పీకి సహకరిస్తారు. మిగతా 15 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తారు.

ఇప్పటి వరకు ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల్లో చేవెళ్ల- కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్- కడియం కావ్యజహీరాబాద్- గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్- బాజిరెడ్డి గోరవర్ధన్ రెడ్డి, ఖమ్మం- నామా నాగేశ్వర్‌రావుమహబూబాబాద్- మాలోత్ కవిత, కరీంనగర్- బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి- కొప్పుల ఈశ్వర్‌మహబూబ్‌నగర్- మన్నె శ్రీనివాస్ రెడ్డి, మల్కాజ్‌గిరి- రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్- ఆత్రం సక్కులను ప్రకటించారు. ఈ చర్చల్లో భాగంగానే నాగర్ కర్నూలు బీఆర్ఎస్, బీఎస్పీ ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణ బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పోటీ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని తాము గౌరవిస్తున్నామని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ నేతలు ప్రకటించారు. బీఎస్పీ విజయం కోసం అందరం కలిసి కృషి చేస్తామన్నారు.

## కాంగ్రెస్ లోకి దానం?..

## సిఎం రేవంత్ తో భేటీ

హైదరాబాద్, మార్చి 15 ,మరో ఎమ్మెల్యే బిఆర్ఎస్ చేతినుంచి జారిపోయే పరిస్థితి కనిపిస్తోంది. గత డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గంనుంచి గెలిచిన దానం నాగేందర్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. దానం నేరుగా సిఎం ఇంటికి వెళ్లి ఆయనతో కాసేపు మాట్లాడి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం ఖాయమనే వార్తలు గుప్పుమంటున్నాయి.గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ ప్రభుత్వంపై దానం ప్రశంసలు కురిపిస్తున్నారు.



రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో కష్టపడి పనిచేసి, ఆ పదవిని సాధించుకున్నారని గతంలో ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందనడం భావ్యం కాదని ఒక సందర్భంలో అన్నారు. ఇటీవల దానం మీడియాతో మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వచ్చాక ఉద్యోగులకు రోజుకో పండుగ వస్తోందని ప్రశంసించారు. రేవంత్ సర్కార్ ఉద్యోగులకు అన్నీ శుభవార్తలే చెబుతోందని కామెంట్ చేశారు.

శ్రీ ప్రస్థానం

## సంపాదకీయం

# కార్పొరేట్ క్విడ్ ప్రోకో..

ఎలక్టోరల్ బాండ్ వివరాలను వెల్లడించడానికి జూన్ 30 వరకు పొడిగింపు కోసం సుప్రీంకోర్టులో ఎస్బీఐ పిటిషన్ దాఖలు చేస్తే, ఈ పొడగింపు కుదరదంటూ.. మార్చి 12వ తేదిలోపు వివరాలు సమర్పించాలని ఆదేశించింది. దీంతో ఎస్బీఐ ఆ వివరాలను ఈసీకి అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. సుప్రీంకోర్టు తీర్పు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని చెప్పవచ్చు. పాలక పక్షం ప్రాపకం కోసం పాకులాడని కార్పొరేట్ సంస్థ ఉంటుందా? అని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వంటి ఆర్థిక వేత్తలు సందేహాలు వ్యక్తం చేయడం ఈ సందర్భంగా మన గుర్తించుకోవాలి. కార్పొరేట్ చందాల పై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే, అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనక ఉండేటటువంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారెంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి,రాజకీయ పార్టీలు కార్యకర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. ప్రస్తుతం అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దటం తక్షణావసరం. అందుకే ఓటర్లందరూ విద్యావంతులై ఆలోచించాలి. అవినీతికి కళ్లెం పడుతున్న ప్రభుత్వాలను కూల్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి.రాజకీయ చందాలకు చట్టబద్ధమైన నిధులను నియంత్రిత బ్యాంకింగ్ మార్గాల ద్వారా సేకరించడాన్ని ప్రోత్సహిస్తున్నామని, చందాలు ఇచ్చుకునే వారు రాజకీయ వేధింపులకు గురికాకుండా ఉండేందుకు పేర్లను గోప్యంగా ఉంచటం అవసరమని ప్రభుత్వం చేసిన వాదనను ధర్మాసనం గతంలోనే తోసిపుచ్చింది. కంపెనీలు చందాలు ఇస్తున్నాయి అంటే, బదులుగా ఏదైనా లబ్ధి పొందాలని ఆలోచన దాని వెనక దాగి ఉండే అవకాశాలు ఉంటాయని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అంటే, ఇచ్చిపుచ్చుకునే ధోరణి (క్విడ్ ప్రో కో) ఇక్కడ పనిచేస్తుందని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకు ఈ ఇచ్చుకోవడం అనేది గొడ్డలిపెట్టు వంటిదని హెచ్చరించారు. బాండ్లు పారదర్శకతకు మసి పూస్తాయని గతంలో ఈ కేసు విచారణ సందర్భంగా ఆయన ఉటంకించారు.నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేసిన ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని 2024 ఫిబ్రవరి 15న చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించింది. ఈ పథకం సమాచార హక్కును ఉల్లంఘిస్తున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బెంచ్ ఏకాభిప్రాయ తీర్పులో స్పష్టం చేసింది. అయితే, ఈ కేసులో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి. కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా 'స్వచ్ఛందంగా' చెల్లించే చందాల సమాచారం గోప్యంగా ఉంచటం చెల్లుతుందా? తదనుగుణంగా ప్రజాప్రాతినిధ్య చట్టానికి, ఆదాయపు పన్ను చట్టానికి, కంపెనీల చట్టానికి చేసిన సవరణలు చెల్లుబాటు అవుతాయా? అనేది మొదటిది. ఇక రెండోది... కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు 'అపరిమితమైన' చందాలు సమర్పించుకోవడానికి సంబంధించి కంపెనీల చట్టానికి చేసిన మరో సవరణ రాజ్యాంగబద్ధత గురించి. ఈ రెండు అంశాల్లోనూ కేంద్రానికి ప్రతికూలంగానే కోర్టు తీర్పు వెలువడింది.పౌరులు తమ 'ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలంటే రాజకీయ పార్టీలకు అందుతున్న నిధుల సమాచారం తెలుసుకోవడమనేది తప్పనిసరని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. కానీ ఈ పథకంలో పారదర్శకత లోపించడాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. రాజ్యాంగంలోని 19(1 )(ఏ) అధికరణాన్ని ఇది స్పష్టంగా ఉల్లంఘిస్తున్నది అని ఆయన తేల్చి చెప్పారు. ఈ తీర్పు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీకి పెద్ద చెంపదెబ్బేనని చెప్పాలి. అంతేకాక ఎస్బీఐ ఈ బాండ్ల జారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. పైగా తీర్పు వెలువడే వరకు నగదుగా మార్చుకోని బాండ్లను పార్టీలు వెనక్కి తిరిగి ఇచ్చివేయాలని కూడా స్పష్టం చేసింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన 2019 ఏప్రిల్ 12 నుంచి మొత్తం అన్ని బాండ్ల వివరాలు సమర్పించాలని ఎస్బీఐని ఆదేశించింది. అదేవిధంగా, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు పొందిన రాజకీయ పార్టీల వివరాలను తెలపాలని పేర్కొంది. ఈ రెండు మార్చి 6వ తేదీలోగా జరగాలని గడువును కూడా విధించింది. కానీ దానిని జూన్ 30 వరకు పొడిగించాలని ఎస్బీఐ కోరింది.నిర్దిత పరిస్థితుల్లో కంపెనీలు రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చ వచ్చునని కంపెనీలు చట్టం(2013)లో 182 వ నిబంధన అనుమతిస్తున్నది. అయితే, 2017 లో 'ఫైనాన్స్ చట్టానికి' సవరణలు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం అనేక మినహాయింపులను అమలులోకి తెచ్చింది. వీటి ఆధారంగా 2018 నుంచి ఎలక్టోరల్ బాండ్ల పథకం అమల్లోకి వచ్చింది. 2018 నుంచి 2022 మార్చి వరకు జారీ అయిన మొత్తం ఎలక్టోరల్ బండ్లలో 57 శాతం అంటే, రూ.5,271 కోట్లు బీజేపీకి వెళ్లాయి.

# గొల్ల,కుర్మ ఒకటి కాదు,గుర్తించండి

గొర్రెలు కాస్తూ జీవిస్తున్న ?కురుమలు
ఆర్థికంగా,సామాజికంగా ముందంజలో? గొల్లలు
కురుమ కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
కురుమ సంఘం సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ కురుమ ఆనంద్



నర్సాపూర్ ప్రతినిధి ( ప్రస్థానం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ప్రకటన చేయడం హర్షనీయమని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన గొల్ల కురుమ కార్పొరేషన్ పట్ల కురుమ సంఘానికి అభ్యంతరాలు ఉన్నాయని కురుమ సంఘం సోషల్ మీడియా మండల్ ప్రెసిడెంట్ కుర్మ ఆనంద్ విలేకరులతో మాట్లాడారు. గొల్ల, కురుమ కులాలు ఒకటి కాదని కురుమలు గొర్రెలు కాస్తూ ప్రత్యేకంగా దాని పైన ఆధారపడి జీవిస్తున్నారు. గొల్లలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా కూడా కురుమల కంటే ముందంజలో ఉన్నారని, వారి ఆచార వ్యవహారాలు కూడా వేరుగా ఉంటాయని, ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గొల్ల కురుమ కార్పొరేషన్ తో కురుమలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని తెలియజేశారు.దయచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొల్ల కురుమ కార్పొరేషన్ మీద పునః సమీక్షించి కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తద్వారా తాము కూడా అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు అడుగు వేసే అవకాశం ఉంటుంది అని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కురుమ కార్పొరేషన్ గురించి తము పోరాటం చేస్తున్నాము అని, చిత్తశుద్ధి కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

# ఎలక్టోరల్ బాండ్స్ వివరాల సమర్పణలో తిరకాసు




న్యూఢిల్లీ,మార్చి15: ఎలక్టోరల్ బాండ్స్ కేసులో ఎస్‌బిఐ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో తమ ఆదేశాలు పాటించలేదంటూ ఎస్‌బిఐకి సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం నోటీసులు జారీచేసింది. బాండ్స్ వివరాలు వెల్లడించిన ఎస్‌బిఐ.. ఆ బాండ్స్ నెంబర్లను అందజేయక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాండ్స్ నెంబర్లు లేకపోవడంతో ఎవరు ఎవరికిచ్చారన్న విషయం తెలియడం లేదని రాజ్యాంగ ధర్మాసనం ఫైర్ అయ్యింది. అన్ని వివరాలను వెల్లడించాలని గతంలో ఇచ్చిన తీర్పులో వెల్లడించినా.. ఎస్‌బిఐ పట్టించుకోకపోవడంతో సీజేఐ డివై చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎస్‌బిఐ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
వెంటనే బాండ్స్ నెంబర్లతో పాటు వివరాలు అందించాలని ఆదేశం
విచారణను సోమవారానికి వాయిదా వేసిన ధర్మాసనం

తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది సుప్రీం ధర్మాసనం. అప్పటిలోగా ఎస్‌బిఐ వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కాగా, సీల్డ్ కవర్‌లో గతంలో ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని రిజిస్ట్రీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అంతేకాదు.. సీల్డ్ కవర్‌లో ఇచ్చిన వివరాలను కూడా కేంద్ర ఎన్నికల కమిషన్ వెబ్ సైట్‌లో శనివారం సాయంత్రం 5గంటలకల్లా ఉంచాలని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘానికి అందించిన వివరాలు సరిగా లేవని అసహనం వ్యక్తం చేసింది. అన్ని వివరాలు చెప్పాలని గతంలో ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసినా.. అందుకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు సీజేఐ చంద్రచూడ్. ఈ నెల 18లోగా అన్ని వివరాలు ఈసీకి ఇవ్వాలని ఎస్‌బిఐని ఆదేశించారు. మరోవైపు గతంలో సీల్డ్ కవర్ లో ఈసీ ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని సూచించింది సుప్రీంకోర్టు. సీల్డ్ కవర్ లో ఇచ్చిన వివరాలను కూడా కేంద్ర ఎన్నికల కమిషన్ తన వెబ్ సైట్ లో రేపు సాయంత్రం 5 గంటల వరకు ఉంచాలని ఆదేశించింది. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈలోగా తమ ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఎస్‌బిఐని ఆదేశించింది.

# తమది ప్రజాప్రభుత్వం..గడీల పాలన కాదు

ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నాం
సంక్షేమంతో వందరోజుల్లోనే ప్రజల మన్నన పొందాం
సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,మార్చి15: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోందని సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మితో మొదలు ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కీలకమైన రెండు హామీలను అమలు పరిచిందన్నారు. మొదటిది మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సుల్లో తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని డిసెంబర్ 9 నుంచి ప్రారంభించింది. దీనికి అనూహ్య స్పందన వచ్చింది. ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 30 కోట్ల మంది వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని మంత్రి అన్నారు. అదే రోజు ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. . దీన్ని కూడా ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఈ రెండు పథకాలు అర్హుల డేటా అవసరం లేకుండా అమలు చేయతగిన పథకాలు అందుకే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశామని అన్నారు. కానీ మిగతా పథకాలు అమలు చేయడానికి లబ్దిదారుల డేటా కచ్చితంగా అవసరం. దీన్ని గ్రహించిన ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అమల్లోకి గృహజ్యోతి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలంటే కచ్చితంగా డేటా అవసరమని గ్రహించి ప్రజాపాలన దరఖాస్తు పక్రియ చేపట్టినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,గ్రామాన వార్డు వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దరఖాస్తులను తీసుకుంది. వీటిని యుద్ధప్రాతిపదికన స్క్రూటినీ చేసి లబ్దిదారుల ఎంపిక మొదలు పెట్టాం. గృహజ్యోతి పథకంతోపాటు ఐదువందలకే సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ మధ్య కాలంలోనే ఖమ్మంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామన్నారు. దీని కోసం లబ్దిదారుల ఎంపిక పక్రియ ప్రారంభమైంది. వీటితోపాటు మహిళలకు 2వేల ఐదు వంద రూపాయల నగదు బదిలీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు 12వేల నగదు సాయం పథకాలు అమలులోకి తీసుకురావాల్సి ఉందని అన్నారు. అందుకోసం కసరత్తు సాగుతందని మంత్రి అన్నారు. ఎన్నికల హామిల్లో ముఖ్యమైన ఉద్యోగాల భర్తీ కూడా రేవంత్ సర్కారు చేపట్టిందని మంత్రి అన్నారు. మెగా డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ విడుదలయ్యిందన్నారు. టీఎస్‌పీఎస్సీ ని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డిని నియమించాక పనులు సాఫీగా సాగుతున్నాయని చెప్పారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతోపాటు 11 వేలకుపైగా ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చి జాయినింగ్ ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తున్న వారికి పత్రాలు అందించి వారికి ట్రైనింగ్ ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్, ఆర్థిక, జనలవనరుల విభాగాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు విడుదల చేసి, వాస్తవ పరిస్తితులను ప్రజలకు వివరించామని అన్నారు. అసెంబ్లీలో కూడా చర్చకు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత విధానాలతో తెలంగాణ రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చింది. మేడిగడ్డ విషయంలో జరిగిన విధ్వంసాన్ని ప్రపంచానికి తెలియజేసాం. కేంద్రం, గవర్నర్‌తో ఎలాంటి ఘర్షణపూరిత వాతావరణ లేకుండా ప్రభుత్వం స్నేహపూరకంగానే నడుచు కుంటోందని చెప్పారు. గవర్నర్‌తో కలిసి వివిధ కార్యక్రమాల్లో సిఎం రేవంత్ పాల్గొన్నారు. అందుకే రేవంత్ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు రిఫరెండమ్‌గా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్... ఎక్కువ సీట్లు గెలుచుకునే దిశగా దూసుకెళ్తోంది. చాలా మంది బీఆర్ఎస్, బీజేపీ లీడర్లు కూడా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు.

# 20నుంచి ధర్మపురి బ్రహ్మోత్సవాలు

సిఎం రేవంత్‌ను ఆహ్వానించిన పూజారులు

హైదరాబాద్,మార్చి15: ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు జరుగుతన్నాయి. ఏటా ఉత్సవాలను అత్యంత వైభవంగా చేపడతారు. ఈ నెల 20 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత వస్తున్న ఉత్సవాలు కావడంతో స్థానిక నేతలు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. ఈ మేరకు సిఎంను ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించిన ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు.

# అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ను కలిసిన జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్



ఆందోల్ శ్రీ ప్రస్థానం ప్రతినిధి:-ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారు ఈ సందర్భంగా అనిల్ గారిని అభినందించారు. అనంతరం ఎన్నికల వ్యూహాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఇప్పటికే ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని గుర్తు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహిరాబాద్ ఎంపీగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్ గారిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని భీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌రాష్ట్రనాయకులు జైపాల్‌రెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్‌నాయకులుపాల్గొన్నారు

# ఐదు తరగతులకు ఒకే గది..

సౌకర్యాలు సైతం కరువు - మంత్రి ప్రత్యేక చొరవ చూపి.. న్యాయం చేయాలి
ఉపాధ్యాయురాలు సునీత-






అందోల్ శ్రీ ప్రస్థానం:-ఒకే గదిలో 5 క్లాసులు నడుపుతూ ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులు, చదువులు అర్థం కాకుండా విద్యార్థుల దీన పరిస్థితి అందోలు నియోజకవర్గం పోసానిపేట ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న వైనం. ఈ పరిస్థితి గత కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్నప్పటికీ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఐదు తరగతులకు సంబంధించిన 70 మంది విద్యార్థులకు విద్యాబోధన చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉందని ఉన్నత అధికారులకు తెలిపిన ఫలితం లేకుండా పోతుందని వారు తెలిపారు.ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ ఇప్పటికైనా పట్టించుకుని అదనపు తరగతి గదులను నిర్మించి ఇస్తే విద్యార్థుల చదువులకు ఆటంకాలు రాకుండా విద్య బోధన చక్కగా కొనసాగుతుందని వారు కోరుతున్నారు.

# బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు ఖరారు

హైదరాబాద్, మార్చి 15 ఈ ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని భారత్ రాష్ట్ర సమితి, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నిర్ణయించాయి. ఈ మేరకు సీట్ల పంపకాలు కూడా పూర్తి చేసుకున్నాయి. ఇప్పటికే గులాబీ పార్టీ 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పుడు రెండుస్థానాలను బీఎస్పీకి ఇచ్చింది. అంటే ఇంకా నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.బీఎస్పీ పోటీ చేసే సీట్లు ఇవేహైదరాబాద్‌నాగర్‌కర్నూల్ - ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ఈ రెండు స్థానాల నుంచి బీఎస్పీ అభ్యర్థులు పోటీ చేయనున్నారు.

ఇక్కడ బీఆర్ఎస్ నేతలు బీఎస్పీకి సహకరిస్తారు. మిగతా 15 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తారు.ఇప్పటి వరకు ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థులు వీళ్లేచేవెళ్ల- కాసాని జ్ఞానేశ్వర్‌వరంగల్- కడియం కావ్యజహీరాబాద్- గాలి అనిల్‌కుమార్‌నిజామాబాద్- బాజిరెడ్డి గోరవర్ధన్ రెడ్డిఖమ్మం- నామా నాగేశ్వర్‌రావుమహబూబాబాద్- మాలోత్ కవితకరీంనగర్- బోయినపల్లి వినోద్‌కుమార్‌పెద్దపల్లి- కొప్పుల ఈశ్వర్‌మహబూబ్‌నగర్- మన్నె శ్రీనివాస్ రెడ్డిమల్కాజ్‌గిరి- రాగిడి లక్ష్మారెడ్డిఆదిలాబాద్- ఆత్రం సక్కుఈ చర్చల్లో భాగంగానే నాగర్ కర్నూలు బీఆర్ఎస్, బీఎస్పీ ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణ బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పోటీ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని తాము గౌరవిస్తున్నామని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ నేతలు ప్రకటించారు. బీఎస్పీ విజయం కోసం అందరం కలిసి కృషి చేస్తామన్నారు.






# 'రజాకార్' ఎలా ఉందంటే?

తెలంగాణ విముక్తి పోరాటం, రజాకార్ల దాడి నేపథ్యంలో తెరకెక్కిన సినిమా 'రజాకార్'. ఇందులో ఇంద్రజ, బాబీ సింహా, అనసూయ, రాజ్ అర్జున్, మకరంద్ పాండే, వేదిక, ప్రేమ, జాన్ విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. యాటా సత్యనారాయణ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. ట్రైలర్ తోనే ఎన్నో వివాదాలకు తెర లేపిన ఈ చిత్రం.. అన్ని అడ్డంకులను దాటుకొని ఎట్టకేలకు ఈరోజు (మార్చి 15) శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీ పబ్లిక్ టాక్ ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం! భారతదేశానికి 1947 ఆగస్ట్ 15న స్వాతంత్ర్యం వస్తే.. హైదరాబాద్ సంస్థానం మాత్రం 1948 సెప్టెంబర్ 17 వరకు నిజాంలు పరిపాలించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలోని అన్ని రాజ్యాలను, సంస్థానాలను భారత్‌లో విలీనం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. నిజాం ఏడో రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ (మకరంద్ దేశ్ పాండే) మాత్రం దీనికి ససేమిరా అంటాడు. రజాకార్లు అనబడే ప్రైవేటు సైన్యం ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని తుర్కిస్తాన్ అనే ప్రత్యేక దేశంగా ప్రకటించుకొని పాలన కొనసాగించాలని ప్రయత్నాలు చేస్తాడు. ఇందులో భాగంగా రజాకార్ల చీఫ్ ఖాసిం రిజ్వీ (రాజ్ అర్జున్) ఆధ్వర్యంలో ప్రజలందరిని బలవంతంగా మతం మార్పిడి చేయించి, ఒకే మతానికి చెందిన దేశంగా మార్చాలని ప్రయత్నిస్తాడు. ఉర్దూని అధికార భాషగా ప్రకటిస్తూ.. తెలుగు, కన్నడ, మరాఠి భాషలపై నిషేధం విధిస్తారు. ఇష్టారీతిన పన్నులు ప్రజలను చిత్ర హింసలకు గురి చేస్తూ.. మారణ హోమం సృష్టిస్తారు. ఆ సమయంలో ఐలమ్మ(ఇంద్రజ), రాజిరెడ్డి(బాబీ సింహా), గూడూరు నారాయణతో సహా చాలామంది విప్లవకారులు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తారు. నిజాం దురాగతాలు తెలుసుకున్న అప్పటి భారత హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ (రాజ్ సప్రు) హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేయడానికి పోలీస్ చర్యకు సిద్ధపడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? నిజాం ప్రభువు నుంచి స్వాతంత్ర్యం సాధించే క్రమంలో తెలంగాణ ప్రజలు ఎలాంటి తిరుగుబాటు చేశారు? వాళ్లను అణగదొక్కేందుకు రజాకార్లు ఎలాంటి అకృత్యాలకు పాల్పడ్డారు? భారత ప్రభుత్వం చేపట్టిన పోలీస్ చర్య ఏంటి? అనేది తెలియాలంటే 'రజాకార్' సినిమా చూడాల్సిందే. ంశ్రీబనీ ఖీవజీట – అందాల రాశి అవకాశం సద్వినియోగం చేసుకుందా? నిజాం పరిపాలనలో హైదరాబాద్ సంస్థానంలో ఎలాంటి అరాచకాలు, అకృత్యాలు జరిగాయి.. రజాకార్లు ఎంతటి దురాగతాలకు పాల్పడ్డారు అనేది చరిత్ర పుటల్లో ఇప్పటికీ సజీవంగానే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అనేక సినిమాలు తెరకెక్కగా.. 'రజాకర్' రూపంలో మరోసారి తెర మీద ఆవిష్కరించే ప్రయత్నం చేశారు దర్శకుడు యాట సత్యనారాయణ. తెలంగాణ చరిత్ర, స్వాతంత్ర్యానంతరం దేశంలోని పరిస్థితులతో సినిమాని ప్రారంభించి.. హైదరాబాద్ సంస్థానంలో నిజాం పరిపాలన, రజాకర్ల దురాగతాలను దుశ్చర్యలను చూపిస్తూ ఆసక్తికరంగా కథను ముందుకు నడిపించారు. – బాలీవుడ్– టాలీవుడ్ బ్రదర్స్ టైపు: అల్లు అర్జున్ ఫస్టాఫ్ లో నైజాం ప్రభువు పరిపాలన, రజాకర్ల అకృత్యాలను చూపిస్తే.. సెకండాఫ్ లో వాళ్లకి ఎదురు తిరిగిన ప్రజల పోరాట స్ఫూర్తిని చూపించారు.




# అలియా భట్ బెంచీలు తుడిచే పరిస్థితి ఎందుకొచ్చింది..?



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ ప్రతిభ అందరికీ తెలిసిందే. ఎలాంటి పాత్ర ఇచ్చినా ప్రేక్షకులను మెప్పించే అలియా భట్ మొన్నటిదాకా దర్శక నిర్మాత మహేష్ భట్ కూతురు ఆ తర్వాత స్టార్ హీరో సతీమణి కానీ ఇప్పుడు ఒక అభినయ తార . 2012 లో స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ సినిమాతో తెరంగేట్రం చేసిన అలియా భట్ హైవే, 2 స్టేట్స్, కపూర్ అండ్ సన్స్ సినిమాల్లో నటించి రాణించింది. అయితే తను మహేష్ భట్ కూతురు కాబట్టి అవకాశాలు రాలేదు. తన టాలెంట్ ప్రూవ్ చేసుకున్నా కాబట్టే అవకాశం ఇచ్చారని అంటుంది అలియా భట్. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ సినిమా కోసం 400 మందితో పోటీ పడి మరీ ఆ ఛాన్స్ అందుకుంది అలియా భట్.మహేష్ భట్ పేరు వాడుకోకుండా సినిమాల్లోకి రావాలని ఆమె స్టూడియోల చుట్టూ ఒక ఛాన్స్ ప్లీజ్ అంటూ తిరిగిందట. ఇక మొదటి సినిమా కోసమే దాదాపు 16 కేజీల దాకా బరువు తగ్గి అందరికీ షాక్ ఇచ్చింది అలియా భట్. కెరీర్ మొదట్లో తాను ఏ ఇంటర్వ్యూకి వెళ్లినా నెపోటిజం గురించి అడిగేవారు. సినీ బ్యాక్ గ్రౌండ్ ఉంది కాబట్టే రాణించగలుగుతోందని అనేవారు. అయితే తాము ఎంత కష్టపడి పనిచేస్తున్నా సరే అలా ఎందుకు అంటున్నారో అర్థమయ్యేది కాదని అలియా ఒక టైం లో చెప్పుకొచ్చారు.ఇక చిన్ననాటి విషయాల గురించి ఒక ఇంటర్వ్యూలో ప్రస్తావించిన అలియా భట్ ముంబైలోని జమ్నాబాయ్ నర్సీ స్కూల్ లో చదువుకున్నారని చెప్పారు. రోజూ స్కూల్ కి వెళ్లడం అక్కడ బాత్ రూమ్ లోనే నిద్రపోయే దాన్ని.. ఒకసారి టీచర్ తనని చూసి వారం పాటు క్లాస్ రూం బెంచీలను తుడవమని పనిష్మెంట్ ఇచ్చిందని చెప్పారు అలియా భట్. అప్పుడు అది కాస్త ఇబ్బందిగా అనిపించినా ఇప్పుడు తలచుకుంటే చాలా సరదాగా అనిపిస్తుంది. ఇక తనకు ఇష్టమైన ఫుడ్ గురించి చెబుతూ చేపలు, రసగుల్లా, ఫ్రెంచ్ ఫ్రైస్, పెరుగన్న, పెసరపప్పు హల్వా ఇష్టంగా తింటానని చెప్పింది. భోజనంలో ఏవి ఉన్నా లేకపోయినా పెరుగు మాత్రం కచ్చితంగా ఉండాలని అంటుంది అలియా భట్. ఇక తనకు పిల్లులు అంటే ఇష్టమని తను పెంచుకునే పిల్లి పేరు ఎడ్వర్డ్ అని చెప్పారు అలియా.అలియా భట్ కెరీర్ లో తనకు పేరు తెచ్చిన సినిమాలు చాలానే ఉన్నాయి. ఉడ్తా పంజాబ్ నుంచి రాజీ, డియర్ జిందగీ, గల్లీ బాయ్, సడక్ 2 సినిమాల్లో అలియా నటన అందరినీ ఆకట్టుకున్నారు. ఇక సంజయ్ లీలా భన్సాలి డైరెక్షన్ లో తెరకెక్కిన గంగూబాయి కఠియావాడి సినిమా అయితే అలియా కెరీర్ బెస్ట్ అని చెప్పొచ్చు. ఆ సినిమా లో వేశ్యగా నటించిన అలియా జాతీయ అవార్డు కూడా అందుకుంది.బాలీవుడ్ సినిమాలతోనే అలరించడం కాదు తెలుగులో ఖీఖీఖీ లో సీత పాత్రలో అదరగొట్టింది అలియా భట్. ట్రిపుల్ ఆర్ లో అలియా నటించడం ఆ సినిమాకు సెపరేట్ క్రేజ్ తెచ్చింది. ఆ తర్వాత బ్రహ్మాస్త్రం అంటూ డబ్బింగ్ సినిమాతో కూడా అలరించారు. లాస్ట్ ఇయర్ రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ సినిమా చేసిన అలియా భట్ హార్ట్ ఆఫ్ స్టోన్ అనే హాలీవుడ్ సినిమా కూడా చేశారు. ప్రస్తుతం జిగ్రా అనే సినిమాతో త్వరలో రాబోతుంది. వీటితో పాటుగా మరోసారి సంజయ్ లీలా భన్సాలి సినిమా చేశారు యశ్ రాజ్ ఫిలింస్ చేస్తున్న స్పై యూనివర్స్ లో కూడా నటిస్తున్నారు అలియా భట్.హీరోయిన్ గానే కాదు నిర్మాతగా కూడా తన అభిరుచి చాటుతుంది అలియా భట్. డార్లింగ్స్ సినిమాతో నిర్మాతగా మారిన అలియా పోచర్ వెబ్ సీరీస్ కి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా చేసింది. అలియా భట్ కు డైరీ రాసే అలవాటు ఉందట. ఎంత లేట్ అయినా.. అలసటగా ఉన్నా డైరీ రాసే నిద్రపోతుందట. ఇక తనకు ఇష్టమైన హీరోయిన్స్ గా కరీనా, కరిష్మా పేరు చెప్పే అలియా భట్.. హీరోల్లో షారుఖ్ ఖాన్ అని చెప్పారు. తెలుగులో ప్రభాస్ అంటే ఇష్టమని బాహుబలిలో ప్రభాస్ నటన ఎంతో నచ్చిందని అన్నారు అలియా భట్. అవకాశం వస్తే ప్రభాస్ తో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు రెడీ అంటుంది అలియా భట్.నటిగా సత్తా చాటుతూ నిర్మాతగా అభిరుచి గల సినిమాలు చేస్తున్న అలియా భట్ పుట్టినరోజు నేడు.. ఆమె ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ హ్యాపీ బర్త్ డే అలియా భట్.

# దశ మూలాలు కలిగిన ఈ ఆయుర్వేద ఔషధం మీ శరీరానికి ఎలాంటి అద్భుతాలు చేస్తుందో తెలుసా?



దశమూల, పది ఎండిన మూలాల మిశ్రమం, వివిధ ఆయుర్వేద ఔషధాలలో ఉపయోగించే పురాతన ఆయుర్వేద సూత్రం. రూట్ మిశ్రమం చాలా సంవత్సరాలుగా ఆయుర్వేదంలో ఉపయోగించిన పది వేర్వేరు మొక్కలను కలిగి ఉంటుంది. నరాలు, ఎముకలు, కండరాలు మరియు కీళ్లకు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు, ఆయుర్వేద సూత్రీకరణలో శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ మరియు అనాల్జేసిక్ లక్షణాలు ఉన్నాయి.అనేక ఆయుర్వేద ఔషధాల తయారీలో ఉపయోగించే చాలా సాధారణ పాలీహెర్బల్ కలయిక, దశమూలను రక్తహీనత చికిత్సలో ఉపయోగిస్తారు. డెలివరీ తర్వాత తల్లి సంరక్షణ, జలుబు, దగ్గు, జీర్ణ రుగ్మతలు మొదలైనవి. ఇతర ఆయుర్వేద మందులతో కలిపి వాడటమే కాకుండా, ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి మీ మస్క్యులోస్కెలెటల్ వ్యవస్థకు సంబంధించిన ఇన్ఫ్లమేటరీ వ్యాధులు మరియు బాధాకరమైన రుగ్మతలకు చికిత్స చేయడానికి దశమూలను ఉపయోగించవచ్చు. ఈ వ్యాసంలో దశముల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి మీరు తెలుసుకోవచ్చు.మైగ్రేన్‌లను తగ్గిస్తుందికొన్ని అధ్యయనాల ప్రకారం, మైగ్రేన్ దాడుల నుండి ఉపశమనం అందించడానికి దసములా సహాయపడుతుందని నొక్కి చెప్పబడింది. మూలాల మిశ్రమం అనాల్జేసిక్ లక్షణాలను కలిగి ఉంటుంది. మైగ్రేన్ తలనొప్పి వల్ల వచ్చే నొప్పిని తగ్గించడంలో ఇది పనిచేస్తుంది.దీన్ని గ్రీన్ టీలో కలుపుకుంటే రోగ నిరోధక శక్తి చాలా రెట్లు పెరుగుతుంది, రోగాలు రావు అదేంటో తెలుసా? దీన్ని గ్రీన్ టీలో కలుపుకుంటే రోగ నిరోధక శక్తి చాలా రెట్లు పెరుగుతుంది, రోగాలు రావు అదేంటో తెలుసా?శ్వాసకోశ సమస్యలను నివారిస్తుందిదశములా శ్వాసకోశ వ్యాధులను నివారించడానికి మరియు తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది ఛాతీ మరియు శ్వాసకోశ వాపును తగ్గించడం ద్వారా సహాయపడుతుంది. ఇది ఆస్తమా మరియు కోరింత దగ్గును నివారిస్తుంది. నెయ్యితో దశమూలాన్ని తీసుకోవడం శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.మీరు నిద్ర లేచిన వెంటనే కడుపు నొప్పిగా ఉందా? అయితే జాగ్రత్త వహించండిమీరు నిద్ర లేచిన వెంటనే కడుపు నొప్పిగా ఉందా? అయితే జాగ్రత్త వహించండిజీర్ణక్రియను సులభతరం చేస్తుందివివిద దశములలోని పాతాళ మలబద్ధకం మరియు జీర్ణక్రియను ఉత్తేజపరిచేది మరియు శరీరంలో చల్లదనాన్ని అందించడంలో సహాయపడుతుంది. కాంపారి జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది.మీ శరీరానికి గ్లూకోజ్ ఎందుకు ముఖ్యమో మీకు తెలుసా? మధుమేహానికి దీనికి సంబంధం ఏమిటి?మీ శరీరానికి గ్లూకోజ్ ఎందుకు ముఖ్యమో మీకు తెలుసా? మధుమేహానికి దీనికి సంబంధం ఏమిటి?జ్వరానికి చికిత్స చేస్తుందిఇది యాంటిపైరేటిక్ లక్షణాలను కలిగి ఉంటుంది. పది మూలాల ఆయుర్వేద సమ్మేళనం మితమైన మరియు అధిక జ్వరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మీ శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడంలో కూడా సహాయపడుతుంది. అగ్నిమంత, కంబారి మరియు బిల్వ జ్వరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.గౌట్ ను దూరం చేస్తుందిగౌట్ ను దూరం చేస్తుందిగౌట్ వల్ల కలిగే మంట మరియు నొప్పికి ఇది అద్భుతమైన నివారణ. దసములా అనాల్జేసిక్ లేదా పెయిన్ కిల్లింగ్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది.

# త్రివిక్రం తక్షణ కర్తవ్యం ఏంటి..?

గుంటూరు కారం తర్వాత త్రివిక్రం శ్రీనివాస్ అల్లు అర్జున్ తోనే సినిమా ఫిక్స్ చేసుకున్నాడని తెలిసిందే. పుష్ప 2 తర్వాత బన్నీ చేసే సినిమా త్రివిక్రం దర్శకత్వంలోనే వస్తుందని ఫిక్స్ చేశారు. అఫీషియల్ అనౌన్స్ మెంట్ కూడా చేశారు. అయితే ఇప్పుడు అల్లు అర్జున్ ప్లాన్ మారినట్టుగా తెలుస్తుంది. త్రివిక్రం ను వెనక్కి నెట్టి జవాన్ డైరెక్టర్ అట్లీతో సినిమా ముందుకు తీసుకెళ్లాని చూస్తున్నాడట. సన్ పిక్చర్స్, గీతా ఆర్ట్స్ రెండు కలిసి భారీ బడ్జెట్ తో అట్లీ, అల్లు అర్జున్ కాంబో సినిమా ప్లాన్ చేస్తున్నారని టాక్.ఇప్పటికే అల్లు అర్జున్ కి అట్లీ కథ వినిపించడం బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందట. అయితే త్రివిక్రం తో చేయాల్సిన సినిమా పరిస్థితి ఏంటని కన్ ఫ్యూజన్ కొనసాగుతుంది. తనకు హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన డైరెక్టర్ త్రివిక్రం ను లైట్ తీసుకుని బన్నీ తమిళ దర్శకుడితో సినిమా చేసే పరిస్థితి ఉండదు. గురూజీ తో అల్లు అర్జున్ సినిమా ఉంటుంది. కానీ ముందు అట్లీ సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లి ఆ తర్వాత చిన్నగా త్రివిక్రం సినిమాను మొదలు పెడతారని అంటున్నారు.పుష్ప 2 రిలీజ్ వరకు అల్లు అర్జున్ ఏ సినిమా మొదలు పెట్టే ఛాన్స్ లేదు. ఆ తర్వాత అట్లీ సినిమా సెట్స్ మీదకు వెళ్తే మరో ఆరు నెలలు అంటే ఎలా లేదన్నా త్రివిక్రం ఒక ఏడాది పాటు అల్లు అర్జున్ కోసం వెయిట్ చేయాల్సిందే. ఈలోగా మరో ప్రాజెక్ట్ చేసినా చేయొచ్చు. త్రివిక్రం ప్లాన్స్ ఎలా ఉన్నాయన్నది తెలియాల్సి ఉంది. అల్లు అర్జున్ కోసం అప్పటిదాకా వెయిట్ చేస్తాడా లేదా మరో హీరోతో ఒక సినిమా చకచకా కానిచ్చేస్తాడా అన్నది చూడాలి.త్రివిక్రం సినిమా చేస్తానంటే మేం రెడీ అనే టైర్ 2 హీరోలు చాలా మంది ఉన్నారు. రాం, రవితేజ, నాని ఇలా మీడియం రేంజ్ హీరోలంతా కూడా గురూజీ ఓకే అనాలే కానీ సినిమా చేసేందుకు ఓకే అనేస్తారు. అల్లు అర్జున్ సినిమాకు ముందు త్రివిక్రం మరో సినిమా చేస్తాడా లేదా బన్నీ కోసం వెయిట్ చేస్తాడా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది. ఒకవేళ ఇదంతా కాకుండా త్రివిక్రం సినిమానే ముందు కానిచ్చేసి ఆ తర్వాతే అట్లీకి బన్నీ ఛాన్స్ ఇచ్చినా ఇవ్వొచ్చనే టాక్ కూడా ఉంది. అలా అయితే త్రివిక్రం అల్లు అర్జున్ సినిమా కోసమే పనిచేయాల్సి ఉంటుంది. ఈ క్లారిటీ రావాలంటే మరికొన్నాళ్లు వెయిట్ చేయక తప్పదు.



# టీమిండియా ట్రోఫీ గెలవాలంటే అతడు జట్టులో ఉండాల్సిందే!

విరాట్ కోహ్లి గురించి వస్తున్న వార్తలపై టీమిండియా మాజీ కెప్టెన్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ మండిపడ్డాడు. పనీపాటా లేని వాళ్లే వదంతులు సృష్టించి జనాల మీదకు వదులుతారని ఘాటు వ్యాఖ్యలు చేశాడు.అసలు కోహ్లి లేని ప్రపంచకప్ జట్టును ఊహించడం కూడా కష్టమన్నాడు.కాగా టీ20 వరల్డ్‌కప్–2024 భారత జట్టులో కోహ్లికి చోటు ఇవ్వకుండా.. యువకులకు పెద్దపీట వేయాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కోహ్లి బ్యాటింగ్ స్టైల్ వెస్టిండీస్ పిచ్‌లకు అంతగా సూట్ కాదని.. అందుకే ఈ ఢిల్లీ బ్యాటర్‌ను తప్పించాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు వదంతులు వ్యాపించాయి.టీమిండియా గెలవాలంటే అతడు ఉండాల్సిందేఈ విషయంపై క్రిష్ణమాచారి శ్రీకాంత్ తనదైన శైలిలో స్పందించాడు. "విరాట్ కోహ్లి లేకుండా టీ20 ప్రపంచకప్ టీమా? ఛాన్సే లేదు. 2022లో జట్టును సెమీస్‌కు చేర్చిన ఘనత తనది.ఆ ఎడిషన్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ కూడా అతడే. అలాంటి వ్యక్తికి జట్టులో చోటు ఉండదా? అసలు ఈ పుకార్లు పుట్టిస్తున్నది ఎవరు? వాళ్లకు వేరే పనులేమీ లేవా? నిరాధారపూరిత వ్యాఖ్యలతో ఎందుకు గందరగోళం సృష్టిస్తున్నారు?ఒకవేళ ఈసారి టీమిండియా గనుక టీ20 వరల్డ్‌కప్ గెలవాలంటే విరాట్ కోహ్లి కచ్చితంగా జట్టులో ఉండి తీరాల్సిందే" అని చిక్కా తన అభిప్రాయాన్ని కుండబద్దలుకొట్టినట్లు చెప్పాడు. ఇక ఇదే విషయం గురించి పాకిస్తాన్ మాజీ స్పిన్నర్ డానిష్ కనేరియా కూడా స్పందించాడు.సచిన్ మాదిరే కోహ్లికి కూడా ఆ గౌరవం దక్కాలిఈ మేరకు.. "వన్డే వరల్డ్‌కప్ లేదంటే టీ20 ప్రపంచకప్.. ఈవెంట్ ఏదైనా.. జట్టును ఒడ్డుకు చేర్చే ఆటగాడు ఉండాల్సిందే. విరాట్ కోహ్లి వంటి ఆటగాళ్లు కేవలం జట్టులో ఉంటే చాలు. అన్నీ సజావుగా సాగిపోతాయి.వందకు వంద శాతం జట్టుకు కోహ్లి అవసరం ఉంది. కోహ్లి కోసం టీమిండియా కచ్చితంగా ప్రపంచకప్ ట్రోఫీ గెలవాలి. 2011లో సచిన్ టెండుల్కర్‌కు దక్కిన మాదిరే విరాట్ కోహ్లికి కూడా గౌరవం దక్కాలి. అతడికి జట్టు ఇచ్చే గొప్ప కానుక అంతకంటే మరొకటి ఉండదు" అని డానిష్ కనేరియా పేర్కొన్నాడు.



# పంటలు నష్టపోయిన రైతులకు పదివేల పరిహారం

## శ్రద్ధా హత్య నిందితుడు అఫ్తాబ్‌ను 8 గంటలు జైలు గది బయటకు అనుమతించాలి: కోర్టు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో సంచలనం సృష్టించిన శ్రద్ధా వాకర్ హత్య కేసులో ప్రధాన నిందితుడు అఫ్తాబ్ అమీన్ పూనావాలా ను రోజులో కొన్ని గంటలు ఓపెన్ జైలులో ఉంచాలని తీహార్ జైలుకు ఢిల్లీ హైకోర్టు సూచించింది. ఇతర ఖైదీలకు వర్తించే నిబంధనల మాదిరిగా రోజుకు ఎనిమిది గంటలపాటు ఏకాంత జైలు గది నుంచి బయటకు వచ్చేందుకు అనుమతించాలని పేర్కొంది. న్యాయమూర్తులు కుమార్ కైట్, గిరీష్ కత్పాలియాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.కాగా, శ్రద్ధా వాకర్‌తో సహజీవనం చేసిన అఫ్తాబ్ పూనావాలా 2022 మే 18న ఆమె గొంతు నొక్కి హత్య చేశాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ముక్కలుగా నరికి పలు చోట్ల పడేశాడు. దర్యాప్తు జరిపిన పోలీసులు అఫ్తాబ్‌ను అరెస్ట్ చేశారు. రోహిణిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్)కు అఫ్తాబ్‌కు తీసుకెళ్తుండగా అతడిపై దాడి జరిగింది. దీంతో నిందితుడికి తగిన భద్రత కల్పించాలని ట్రయల్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా అఫ్తాబ్‌ను తీహార్ జైలులోని గదిలో ఒంటరిగా ఉంచారు.మరోవైపు అఫ్తాబ్ పూనావాలా దీని గురించి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఉదయం, సాయంత్రం గంట చొప్పున జైలు గది నుంచి బయటకు వచ్చేందుకు అఫ్తాబ్‌ను అనుమతించాలని అతడి తరుపు న్యాయవాది కోర్టుకు విన్నవించాడు. ఈ నేపథ్యంలో ఇతర ఖైదీలకు వర్తించే విధంగా అఫ్తాబ్‌ను ఎనిమిది గంటల పాటు జైలు గది నుంచి బయటకు వచ్చేందుకు అనుమతించాలని హైకోర్టు ఆదేశించింది. రాత్రి వేళ ఒంటరిగా ఉండే గదిలో అతడ్ని ఉంచాలని జైలు అధికారులకు సూచించింది.

## జీడీపీ గణాంకాలపై అరవింద్ సుబ్రమణియన్ కీలక వ్యాఖ్యలు



కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించిన జీడీపీ గణాంకాలపై మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జీడీపీ గణాంకాలు అంతుచిక్కనివిగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఓ వార్త సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాజా జీడీపీ గణాంకాలు తనకు అర్థం కాలేదని, ఇవి అంతుచిక్కని విధంగా ఉన్నాయని విస్మయం వ్యక్తం చేశారు. ఉదాహరణకు ప్రభుత్వం వెల్లడించిన ద్రవ్యోల్బణ గణాంకాలు 1-1.5 శాతం మధ్య ఉండగా వాస్తవ ద్రవ్యోల్బణం 3-5 శాతం మధ్య ఉంటుందని పేర్కొన్నారు.ఆర్థిక వ్యవస్థ 7.5 శాతం వృద్ధి చెందుతుంటే ప్రైవేట్ వినియోగం 3 శాతం వెనుకబడిఉందని గుర్తు చేశారు. తాజా జీడీపీ గణాంకాల ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరం మూడో క్వార్టర్‌లో భారత ఎకానమీ 8.4 శాతం వృద్ధి నమోదు చేసింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి, రెండవ క్వార్టర్లలో వృద్ధి రేటును 8.2, 8.1 శాతంగా సవరించారు.గత రెండు, మూడు క్వార్టర్లుగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) గణనీయంగా తగ్గాయని 2014 నుంచి 2018 వరకూ ప్రధాన ఆర్థిక సలహాదారుగా వ్యవహరించిన అరవింద్ సుబ్రమణియన్ వివరించారు. భారత్ పెట్టుబడుకు అత్యంత ఆకర్షణీయ ప్రదేశమైతే, అధికంగా ఎఫ్‌డీఐ ఎందుకు రావడం లేదనే ప్రశ్న ముందుకొస్తోందని చెప్పారు. కార్పొరేట్ పెట్టుబడులు కూడా 2016 స్థాయిల కంటే దిగువన ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## గోదావరిఖని లేబర్ కార్యాలయం పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

కమాన్ పూర్,గోదావరిఖని లేబర్ కార్యాలయం పు లేబర్ ఆఫీసర్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండలం భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో శుక్రవారం నాడు గ్రామ అధ్యక్షుడు ఎస్ కె షరీఫ్ జనరల్ సెక్రెటరీ కుసుమ సురేష్ ఏర్పాటుచేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ లేబర్ కార్యాలయం పై కొంతమంది పని కట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి ఆరోపణలు మానుకోవాలన్నారు.ఇప్పుడున్న లేబర్ అధికారి సకాలంలో మా కార్మికులకు లేబర్ కార్డు క్లెయిమ్స్ రూపాయి ఆశించకుండా సకాలంలో అందిస్తున్నారని అన్నారు.ఇంతకు ముందున్న అధికారి ఆఫీస్ కి వెళ్లిన పనులు జరిగేవి కావని, ఇప్పుడున్న అధికారి ఒక ఫోన్ కాల్ తోనే స్పందిస్తూ కార్మికుల సమస్యలను తెలుసుకుని వాటిని త్వరగా పరిష్కరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలను మానుకోవాలని ఇతవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బైరి శంకర్, జిల్లా కార్యదర్శి కుమ్మం లక్ష్మీనారాయణ ,వెంగళ రాములు, కోయాడ సంపత్ ,గాదె సారయ్య, రోడ్డు రాములు, రాయమల్లు సంతోష్ విష్ణువర్ధన్ రోశయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.



**కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కరువు రాక రైతన్నలు, చేనేత కార్మికుల బలవన్మరణాలు వ్యవసాయాన్ని అథఃపాతాళానికి తీసుకెళ్లిన రేవంత్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్**

హైదరాబాద్,మార్చి15 : కరువుతో పాటు పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. నీరు అందక, కరెంట్ లేక పంటలు ఎండిపోయిన రైతులను గుర్తించి ఎకరాకు పదివేల పరిహారం అందించాలని ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తామని మోసం చేసిందని ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల డీఏలు చెల్లించలేదని తెలిపారు. దివ్యాంగు లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని మోసం చేశారన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం ఉన్నది వచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు అని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది.. రాష్ట్రంలో కరువు వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ రాగానే ఆత్మహత్యలు మొదలయ్యాయని అన్నారు. ఇదేనా మీ పాలన అంటూ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల బలవన్మరణాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 174 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. కావాలంటే ఆత్మహత్య చేసుకున్న రైతన్నల పేర్లు, ఫోన్ నెంబర్లు, గ్రామాల పేర్లతో కూడిన వివరాలను కూడా అందజేస్తానని మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ఉపాధి కోల్పోయి 38 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని.. పనిలేక సిరిసిల్లలో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే మళ్లీ పాత కాంగ్రెస్ పాలన స్టార్ట్ అయ్యిందని చెప్పారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలాగే నేతన్నలు, చేనేత ఆత్మహత్యలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రాష్ట్రంలో కరువు తెచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను నమ్ముకున్నందుకు రైతుల కుటుంబాలు, చేనేత కుటుంబాలు, ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఇది వంద రోజుల పాలనలో కాంగ్రెస్ సాధించుకున్న అప్రతిష్ట అని విమర్శించారు. ఈ ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ ఫెయిల్యూర్ అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు.. కాంగ్రెస్ పాలనతో పొలాలకు మంటలు అంటూ విమర్శలు చేశారు. పాలనలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తామని అన్నారని.. కానీ దానిపై అతీగతి లేదని హరీశ్ రావు అన్నారు. రైతు రుణమాఫీపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని తెలిపారు. ఆసరా ఫించన్లు పెంచుతామని.. ఉన్న పెన్షన్లు సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ పరువు పెంచే ప్రయత్నం చేస్తే.. రేవంత్ రెడ్డి కరువు పెంచడంలో పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశమంతా కరువు ఉందని చేతగాని మాటలు చెబుతూ.. రైతుల నోట్లో మట్టిగొడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు కనిపిస్తే.. పదేండ్ల తర్వాత రైతులు తమ పంట పొలాల్లో మంటలు పెట్టుకునే పరిస్థితులు రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ వ్యవసాయాన్ని శిఖరాగ్రంలో నిలబెడితే.. రేవంత్ రెడ్డి శిథిలావస్థలోకి నెడుతున్నారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో తాగునీటికి, సాగునీటికి లోటులేని పరిస్థితులు ఉంటే.. రేవంత్ రెడ్డి పాలనలో కన్నీళ్లకు కొరత లేని పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చేందుకు మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్ తీసుకొస్తే.. రేవంత్ రెడ్డి రాజ్యంలో ఖాళీ బిందెల ప్రదర్శన కనిపిస్తుందని అన్నారు. ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కూడా ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఖమ్మం పట్టణంలో అయితే మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రతిరోజు ఇంటింటికీ తాగునీరు వచ్చిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఇవన్నీ ఏమైపోయాయని ప్రశ్నించారు. పక్కన కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది కదా.. వాళ్లను అడిగి సాగు నీరు కాకపోయినా కనీసం తాగు నీరు అయినా ఎందుకు తీసుకురాలేకపోతున్నారని నిలదీశారు.

## ఏటా వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు

**భారీగా తరలిరానున్న ప్రజలు**

మహబూబాబాద్,మార్చి15: జిల్లాలోని నర్సింహులపేట మండల కేంద్రం సమీపంలో గల ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి సమేత పద్మావతి, అలివేలు మంగమ్మల బ్రహ్మోత్సవాలు ఈ నెల ప్రారంభం కానున్నాయి. ఈ వేడుకల కోసం ఆలయాన్ని ముస్తాబు చేశారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతం బ్రహ్మోత్సవాల శోభ సంతరించుకుంది. వేంకటేశ్వరుడిని భక్తులు కోరిన కోర్కెలు కొంగు బంగారం అవుతుండడంతో రోజు రోజుకు భక్తుల తాకిడి పెరుగుతూ మినీ తిరుపతిగా వర్ధిల్లుతున్నది. జిల్లాలోని తొర్రూరు, నెల్లికుదురు, మహబూబాబాద్, కురవి, మరిపెడ, డోర్నకల్ మండల ప్రజలతో పాటు ఖమ్మం, నల్గొండ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉన్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని విద్యుత్ దీపాలతో అలంకరించారు..

## ప్రతి 15 నిమిషాలకు ఒక కారు చోరీ

హైదరాబాద్, మార్చి 15, వాహనాల చోరీకి సంబంధించిన సంఘటనలు ప్రతిరోజూ వినిపిస్తున్నాయి, అయితే ఇటీవలి ఒఅఖొ దొంగతనం నివేదిక కొన్ని షాకింగ్ విషయాలు వెల్లడించింది. దేశ రాజధాని ఢిల్లీ దొంగలకు అత్యంత ఇష్టమైన నగరమని, అందుకే ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ప్రతి 14 నిమిషాలకు ఒక కారు దొంగిలించబడుతుందని ఈ నివేదికలో చెప్పబడింది. ఇది కాకుండా మంగళ, ఆది, గురువారాల్లో వాహనాలు ఎక్కువగా చోరీకి గురవుతున్నాయని తెలిసింది. మిగిలిన రోజుల్లో ఏ కారు చోరీకి గురికాలేదని కాదు, ఇతర రోజులతో పోలిస్తే ఈ మూడు రోజుల్లోనే అత్యధిక సంఖ్యలో వాహనాలు చోరీకి గురయ్యాయి. ఏడు రోజులూ దొంగలు కార్లపై నిఘా ఉంచుతారు. దేశంలో అత్యధికంగా వాహనాలు దొంగిలించబడుతున్న ఐదు నగరాలు ఉన్నాయి. ఈ టాప్ 5 జాబితాలో మొదటి పేరు ఢిల్లీ. చెన్నై రెండో స్థానంలో, బెంగళూరు మూడో స్థానంలో, హైదరాబాద్, ముంబై నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఢిల్లీలోని భజన్‌పురా, షాహదారా, పట్‌పర్‌గంజ్, బదర్‌పూర్ మరియు ఉత్తమ్ నగర్‌లో ప్రజల వాహనాలు ఎక్కువగాదొంగిలించబడుతున్నాయి. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, నిస్సందేహంగా అత్యధిక సంఖ్యలో వాహనాలు చోరీకి గురయ్యే నగరం ఢిల్లీ అయితే మరోవైపు 2022తో పోలిస్తే 2023లో ఢిల్లీలో వాహన దొంగతనాల గ్రాఫ్ పడిపోయింది. ఢిల్లీ నగరంలో 2022లో 56 శాతం వాహనాలు చోరీకి గురికాగా, 2023లో ఈ గ్రాఫ్ 37 శాతానికి తగ్గింది.2022తో పోలిస్తే 2023లో తక్కువ వాహనాలు దొంగతనం జరగడం విశేషం. అత్యధికంగా దొంగిలించబడిన వాహనాల్లో 47 శాతం మారుతీ సుజుకీ వాహనాలేనని ఒఅఖొ నివేదిక వెల్లడించింది. మారుతీ సుజుకీతో పాటు, హ్యుందాయ్ కంపెనీకి చెందిన వాహనాలు కూడా దొంగతనానికి గురికాకుండా నిఘా ఉంచాయి. ఒఅఖొ రెండవ దొంగతనం నివేదికలో, అత్యధికంగా దొంగిలించబడిన ఐదు వాహనాల గురించి కూడా



ప్రస్తావించబడింది. ఈ టాప్ 5 జాబితాలో మొదటి పేరు మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్. మారుతీ స్విఫ్ట్ రెండో స్థానంలో, హ్యుందాయ్ క్రెటా మూడో స్థానంలో, హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నాలుగో స్థానంలో, మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ ఐదో స్థానంలో ఉన్నాయి దొంగల నుండి మీ కారును రక్షించడం చాలా కష్టం, కానీ అసాధ్యం కాదు, మీ వంతుగా కొంచెం జ్ఞానం మీ కారుని కాపాడుతుంది. కారును సేవ్ చేయడానికి, మీరు కారు కోసం కొన్ని భద్రతా గాడ్జెట్‌లను కొనుగోలు చేయాలి. అలారం సిస్టమ్, ఇది కారులో తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయబడిన సిస్టమ్. ఎవరైనా కారు గ్లాస్ పగలగొట్టినా లేదా బలవంతంగా కారు తెరిచి కారులో కూర్చోవడానికి ప్రయత్నించినా అలారం మోగడం ప్రారంభమై మీకే తెలుస్తుంది.

## ఆర్థిక మూలాలు దెబ్బతీసేస్తున్నారా...

హైదరాబాద్, మార్చి 15 రేవంత్ రెడ్డి దూకుడు ఆగడం లేదు.. కెసిఆర్ మూలాలను, కెసిఆర్ ఆర్థిక స్తంభాలను సమూలంగా పెకిలించే పనిలోపడ్డాడు. ఇప్పటికే ప్రణీత్ రావును అరెస్టు చేసి ఎవరెవరి ఫోన్లు ట్యాంపరింగ్ చేశారు? దీని వెనుక ఉన్నది ఎవరు? ఎవరు చేయమంటే చేశారు? అనే కోణంలో తీగలాగుతున్నాడు. అక్రమంగా సంపాదించిన ఆస్తులను పడగొడుతున్నాడు.. ఇప్పుడు కెసిఆర్ ఆర్థిక స్తంభమైన మై హోమ్ మీద పడ్డాడు. ఈ సంస్థ భూదాన్ భూముల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై శివకాశి నోటీసులు భూదాన్ భూముల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై శివకాశి నోటీసులు జారీ భూదాన్ భూముల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై రేవంత్ దృష్టి సారించాడు.హైదరాబాద్ నగర శివారులో భూదాన్ భూములను మై హోమ్ ఆక్రమించిందనేది ప్రభుత్వ వాదన. గత ప్రభుత్వం ఈ భూములను మై హోమ్ కంపెనీకి ధారా దత్తం చేసిందని రేవంత్ వద్ద స్పష్టమైన సమాచారం ఉందని వినికిడి. అందులో భాగంగానే రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ద్వారా మై హోం కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. 150 ఎకరాల భూదాన్ భూముల్లో జూపల్లి రామేశ్వరరావుకు చెందిన మై హోమ్ కంపెనీ అక్రమంగా నిర్మాణాలు చేపట్టిందని.. వాటిపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వం నోటీస్ జారీ చేసింది. దీంతో ఒక్కసారిగా కలకలం నెలకొంది. వాస్తవానికి రేవంత్ రెడ్డికి, మై హోమ్ జూపల్లి రామేశ్వరరావుకు ఎక్కడ చెడిందో గాని.. ఇద్దరి మధ్య చాలా గ్యాప్ ఉంది. అప్పట్లో రామేశ్వరరావు తో పడిన గొడవ వల్లే కెసిఆర్ రేవంత్ రెడ్డికి ఘర్షణ మొదలైందని రాజకీయ వర్గాలు అంటుంటాయి. ఆ ఘర్షణ కాస్త చినికి చినికి గాలి వాన లాగా మారి ఇక్కడ దాకా తీసుకొచ్చిందని చెబుతుంటాయి.సో, అందువల్లే రేవంత్ మై హోమ్ జూపల్లి రామేశ్వరరావు వ్యాపారాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇచ్చిన షోకాజ్ నోటీసుకు సానుకూలమైన స్పందన రాకుంటే ఆ భూదాన్ భూముల్లో నిర్మించిన భవనాలను ప్రభుత్వం పడగొట్టే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై మై హోమ్ కోర్టుకు వెళ్లినప్పటికీ ఉపశమనం లభించదని, ఎందుకంటే ప్రభుత్వం వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

## లోక్‌సభ ఎన్నికలకు ముందే చేతులెత్తేసిన కాంగ్రెస్ : పార్టీ విజయావకాశాలపై చిదంబరం సందేహం



రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందనే విశ్వాసం ఆ పార్టీ సీనియర్ నేతల్లోనే వ్యక్తం కావడం లేదు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేస్తున్న తీరు ఆ పార్టీ దుస్థితికి అద్దం పడుతోంది. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేయాలని, దేశమంతటా పరిస్థితిపై తాను మాట్లాడటం లేదని, అయితే కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే ప్రాంతాలు కూడా ఉన్నాయని చిదంబరం వ్యాఖ్యానించారు. అయితే ఆ గెలుపు ప్రభుత్వ ఏర్పాటుకు సరిపోయినంతగా ఉంటుందా అనేది తాను చెప్పలేనని ఆయన తేల్చిచెప్పారు.రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గెలుపు అవకాశాలున్నాయా అని ప్రశ్నించగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అనుకుందాం?అప్పుడు తాము ప్రతిపక్షంలో ఉంటామని, విపక్షం పాత్ర కూడా ముఖ్యమే అని చిదంబరం అసలు విషయం బయటపెట్టేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే విషయంలో ఆయన సందేహం వ్యక్తం చేశారు.ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ బీజేపీ అధికంగా ఓట్లు ఆకట్టుకుంటుంది..అందుకే ఆ పార్టీ గెలుస్తోంది..అయితే కాంగ్రెస్ కోలుకుని మెరుగైన ఓట్లు రాబడుతుందా అనేది ప్రశ్నని పేర్కొన్నారు. తాము కర్నాటక, హరియాణ, తెలంగాణలో గతం కన్నా అధిక ఓట్లను రాబడతామని తాను అనుకుంటున్నానని ఆయన అన్నారు. అయితే తాను హిందీ మాట్లాడే ఉత్తరాది రాష్ట్రాల గురించి జోస్యం చెప్పలేనని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌కు సవాల్.. బీజేపీలో చేరిన ప్రణీత్ కౌర్

చండీఘడ్ : పంజాబ్ రాష్ట్రం పాటియాలా కాంగ్రెస్ మాజీ ఎంపీ ప్రణీత్ కౌర్ బీజేపీలో చేరారు. దీంతో పార్టీ మార్పుపై గత కొంతకాలంగా కొనసాగుతున్న సస్పెన్స్ కు తెరపడింది.ఇక ఆమె బీజేపీలో చేరడంతో బీజేపీ- అకాలీదళ్‌ల మధ్య పొత్తు మరింత సలభం అవుతుందనే రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రణీత్ కౌర్ రాజకీయంపై పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.



## మడత పెట్టి పక్కన పెట్టేశారు..

హైదరాబాద్, మార్చి 15, తొమ్మిదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన గులాబీ పార్టీ జాతీయ పార్టీగా అవతరించింది. అయితే గత ఎన్నికల ఫలితాలతో డీలా పడింది. జాతీయ పార్టీ మాట దేముడెరుగు.. సొంత రాష్ట్రంలో మనుగడ కోసం ప్రయత్నాలు చేయాల్సిన పరిస్థితి కనిపిస్తుందంటే ఎంతలో ఎంత డీలా పడిపోయింది? అని ప్రత్యేకంగా వేరే చెప్పాల్సిన పనిలేదు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన ఉద్యమ సంస్థగా తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటయింది. టీఆర్ఎస్ గా తెలంగాణ ప్రజల నోళ్లలో నానింది. కారు గుర్తును ఒకటి కాదు.. రెండు సార్లు గెలిపించి కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేశారు జనం. తెలంగాణ రాష్ట్రం ఆయన వల్లనే సాధ్యమయిందన్న నమ్మకంతోనే జనం గులాబీ పార్టీ వైపు మొగ్గుచూపారు. ఎవరు చెప్పారో.. తెలీదు.. పేరు మారిస్తే మూడోసారి విజయం ఖాయమని చెప్పారేమో కూడా తెలియదు. కేసీఆర్ మస్కిష్కంలో పుట్టిన ఆలోచన అని కూడా చెప్పలేం. ఇలా కారణాలేవైనా టీఆర్ఎస్ ను ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ గా మార్చి పడేశాడు పెద్దాయన. తనను తప్ప మరెవ్వరినీ ప్రజలు ఆదరించరన్న ధైర్యం కావచ్చు. అందుకే టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీగా తీర్చాలని, దేశాన్ని ఉద్ధరించాలని కారు వేసుకుని బయలుదేరారు సారు. ప్రధానంగా ఒడిశా, మహారాష్ట్రలపైనే ఆయన ఎక్కువ దృష్టి పెట్టారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలపైన కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లలో పార్టీ బలోపేతానికి పెద్దగా ప్రయత్నించలేదనే చెప్పాల్సి ఉంటుంది. అయితే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలయింది. ఆ తర్వాత పరిస్థితులు వేగంగా మారాయి. గతంలో పొత్తుల ఊసే ఎత్తని కేసీఆర్ ఈసారి తెలంగాణలో ఎక్కువ స్థానాలను సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. కమ్యునిస్టులతో ఉప ఎన్నికల్లో పొత్తును పెట్టుకున్న కేసీఆర్ సాధారణ ఎన్నికల్లో మాత్రం ఒంటరిగానే బరిలోకి దిగారు. గేరు మార్చుదామనుకున్న గులాబీ బాస్ కు ఫస్ట్ గేర్ నుంచి ముందుకు పడలేదు. దీంతో కేసీఆర్ అధికారానికి దూరంగా ఉండిపోవాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ఆయన బీఆర్ఎస్ ను ఏ ఏ రాష్ట్రాల్లో పోట ?చేయించాలన్న దానిపై ఇంత వరకూ స్పష్టత రాలేదు. మహారాష్ట్రలో చాలా సభలు పెట్టి హడావిడి చేసిన కేసీఆర్ ఫలితాల తర్వాత అటువైపు చూడటం మానేశారు. దీంతో కేసీఆర్ కు మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలు తమ పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. తాము పోటీ చేయాలా? వద్దా? చెప్పాలంటూ వారు అల్టిమేటం ఇస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757